

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

ఆదివారం 09 నవంబర్ 2025 పేజీలు 8





# ఉపాధి అంచనాకు గ్రామసభలు

**మేజర్ న్యూస్,నల్లగొండ ప్రతినిధి**

వలసలను అరికట్టి స్థానికంగా ఉపాధి కల్పించటమే ఉపాధిహామీ పథకం లక్ష్యం. ఏటా వేల సంఖ్యలో కూలీలు పనుల్లో పాల్గొని ఉపాధి పొందుతున్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పనులగుర్తింపు కోసం గ్రామసభలు జరుగుతున్నాయి. స్థానిక ఎన్నికల కారణంగా ఆలస్యమైనా ఇప్పుడు మళ్లీ ముమ్మరంగా నిర్వహిస్తున్నారు.

**266 ప్రణాళికలు..**

ఈ పథకంలో మొత్తం 266 పనులు జాబితాలో ఉన్నాయి. ఇంకుడు గుంతలు, పశువుల షెడ్లు ,కోళ్ల ఫాం,భూ అభివృద్ధి, భూగర్భ జలాల పెంపు పనులకు ప్రాధాన్యమిస్తున్నారు.జిల్లాలో కొన్ని మండలాల్లో ఉపాధి పథకం గ్రామసభలు జరుగుతుండగా, మరికొన్ని మండలాల్లో నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.అంచనా విలువలతో పాటు పనుల సంఖ్య,అవసరమయ్యే కూలీల పనిది నాలను గుర్తిస్తారు.ఆ తర్వాత ఆమోదం కోసం మళ్లీ గ్రామసభలు నిర్వహిం చాల్సి ఉంటుంది. గుర్తించిన పనులు ఆ ఏడాదిలోనే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి.జిల్లాలో వ్యవసాయరంగంపై 80శాతం మంది ఆధారపడి ఉన్నారు. గ్రామాల్లో ఆయా సీజన్లకు సంబంధించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్థానిక పనులకు అనుగుణంగా గుర్తింపు ప్రక్రియ జరుగుతోంది.ఈ ఏడాది ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో సైతం కూలీల సాయం తీసుకోవచ్చని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.ఒక్కో ఇంటికి 90 రోజులు పనిదినాలు కల్పించాలని నిర్ణయిం చింది. ఉద్యాన పంటలకు సంబంధించి రైతులకు గుంతలు,మొక్కలు నాటడం,నిర్వహణ కోసం పనులు గుర్తించవచ్చు. భూగర్భజలాల పెంపునకు సంబంధించి సేద్యం కుంటలు, సరిహద్దు కందకాలు,ఇంకుడుగుంతలు,భూ అభివృద్ధి పనులు, ముళ్ల కంపల తొలగింపు, మట్టి రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్య మిస్తున్నారు.పంట కాలువలకు ప్రాధాన్యం ఇవ్వాలని రైతులు కోరుతున్నా ప్రభుత్వం ఆ వైపు దృష్టి సారించటం లేదు.

**జిల్లాలో ఇలా..**

**పంచాయతీలు-844.**
**జాబ్‌కార్డులు-3.57 లక్షలు.**
**అర్హులైన మొత్తం కూలీలు 7.5 లక్షలు.**
**యాక్టివ్ కూలీలు-3.78 లక్షలు.**

# యాదాద్రీశుని దర్శించుకున్న ఏపీ హైకోర్టు జడ్జి



**యాదగిరి కొండ,మేజర్ న్యూస్:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి సన్నిధిలో వారాంతపు సెలవులు రావటంతో యాదాద్రి ఆలయ సన్నిధిలో భక్తులరద్దీ పెరిగింది.వేకువ జామున ఉదయాన్నే స్వామివారి దర్శనానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయానికి భక్తుల రద్దీ పెరగడంతో స్వామి వారి ధర్మ దర్శనంకు 2గంటల సమయం ప్రత్యేక ప్రవేశ దర్శనంకి ఒక గంట సమయంపడుతోంది.క్షేత్ర పరిసరాలు భక్తుల సందడి కనిపిస్తుంది. దర్శన క్యూలైన్లు,ఆలయ మాఢ వీధుల్లు,కళ్యాణకట్ట, పుష్కరిణి,కొండపైబస్టాండ్, వ్రత మండపం ఘాట్ రోడ్డు వెంట భక్తులతో కిటకిటలాడుతున్నవి.. ఆలయంలో స్వామివారి నిత్య కళ్యాణం పర్వంలో సువర్ణ పుష్పార్చన, వేద ఆశీర్వచనం భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు.శనివారం రోజు శ్రీమతి జస్టిస్ సుజాత హైకోర్టు జడ్జి ఆంధ్ర ప్రదేశ్ వీరు కుటుంబ సమేతంగా శ్రీ స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. ఆలయ అధికారులకు ఆమెకు ఆలయ మర్యాదలతో దర్శనం కల్పించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

# 'ప్రత్యేక' పాలనలో పడకేసిన పల్లెలు





**పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేక ప్రజల ఇబ్బందులు**

**నిలిచిపోయిన 15వ ఆర్థిక సంఘం నిధులతో ఆర్థిక కష్టాలు**

**ప్రత్యేక నిధులు కేటాయిస్తేనే సమస్యల పరిష్కారం**

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్**

గ్రామ స్వరాజ్యం వెల్లివిరిస్తేనే ప్రజాస్వామ్యానికి అర్థం ఉంటుందని, పల్లెలు పచ్చగా కనిపిస్తాయని, ఆ రీతిలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని జాతిపిత మహాత్మా గాంధీ చెప్పిన సూక్తులు సిద్ధాంతాలు ప్రజా పాలనలో కనిపించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు కోర్టు పరిధిలో ఉండి వాయిదా పడడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పల్లెల్లో పంచాయతీ కార్యదర్శుల పాలనలో పూర్తిస్థాయిలో మౌలిక వసతుల కల్పన అందడం లేదని ప్రజలు బాహాటంగా విమర్శలు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 1781 గ్రామ పంచాయతీలు ఉండగా 15,574 వార్డులు ఉన్నాయి. సర్పంచ్ ఎన్నికలు జరగకపోవడంతో గ్రామాలలో అభివృద్ధి పూర్తిగా కొంటపడింది. పైగా స్థానికంగా ఉండే రాజకీయ సమీకరణలు గ్రామపంచాయతీల అభివృద్ధికి అడ్డంకిగా మారుతున్నాయి. ఆయా పంచాయతీల్లో ఖద్దర్ కహోని తామే పెద్దమనుషులమంటూ కొందరు ఆజమాయషీ చెలాయిస్తున్నారు.ఇంకేముంది స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే వరకు పంచాయతీల్లో ఈ పంచాయతీ పేచీలు తప్పేలా లేవు. ఒకనాడు నిధులు, విధులతో ఉత్సాహంగా అభివృద్ధి, పారిశుద్ధ్యం నిర్వహణ కార్యక్రమాలు చేపట్టగా... గ్రామపంచాయతీలో నేడు కనీసం పారిశుద్ధ నిర్వహణ కూడా కష్టమైనదాని ప్రజలు, కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణతో పాటు చెత్తను తరలించే పంచాయతీ ట్రాక్టర్ల నెలవారి చెల్లింపులు కూడా కష్టమవుతున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1781 గ్రామపంచాయతీలు, 15,574 వార్డులలో అభివృద్ధి అనేది లేదు. రాబోయే సర్పంచ్ ఎన్నికలకు ముందే ఈ చోట మోట లీడర్లంతా తామే పేరుమోసిన నేతలుగా ఉబ్బి తబ్బిపోతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో పలు పార్టీల పెద్దమనుషులు వేరువేరు పార్టీలైన గ్రామంలో ఏవైనా చిన్న పంచాయతీలు పొలాల్లో గట్ల పంచాయతీ, కుటుంబాల తగాదాల్లో , అన్నదమ్ముల, భార్యాభర్తల పంచాయతీలన్నిటికీ ఆ పెద్ద మనుషులే దిక్కు వస్తే రెండుగా చీలిపోయి తగువులు చెప్పేవారు. (మిగతా వార్త 2వ పేజీలో)

# సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

**వలిగొండః మేజర్ న్యూస్ః**

భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి మూసి అభివృద్ధి, బ్రిడ్జి నిర్మాణం, భీమలింగేశ్వర అభివృద్ధికి రెండు కోట్ల రూపాయలు ఇచ్చిన హామీని నిలబెట్టుకోనందుకు మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్,మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ గత ఏడాది తన పుట్టినరోజు సంధర్భంగా ముఖ్యమంత్రి వలిగొండ మండలం సంగెం గ్రామానికి విచ్చేసి ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని, ఏడాదిగడిచిన ఆ హామీలకు అతిగతిలేదని వారు తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి భీమలింగేశ్వర స్వామి కి ఇచ్చిన హామీలను కలలో కనిపించి నెరవేర్చే విధంగా తగిన బుద్ధి చెప్పాలని భీమ లింగేశ్వర స్వామికి పాలాభిషేకం, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు కొప్పుల యాదిరెడ్డి, కాదూరి అచ్చయ్య, రాష్ట్ర నాయకులు ఏల చంద్రశేఖర్ , భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పకీర్ రాజేందర్ రెడ్డి, జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, కనతాల అశోక్ రెడ్డి, మంద నరసింహా, కందుల తానేష గౌడ్,



రామనర్సు, మాజీ ఉప సర్పంచ్ మత్స్యగిరి, వివిధమండలాల అధ్యక్షులు సురేష్ రెడ్డి, సదానందం గౌడ్, రవీందర్ రెడ్డి, బిజెపి మండల నాయకులు లోడే లింగస్వామి గౌడ్, నాగరాజు, వెంకటేశం, రంజిత్ రెడ్డి, మహేష్, మత్స్యగిరి, నరేందర్ రెడ్డి, శశికాంత్, సైదుల్ రెడ్డి, మహేందర్, శ్రీనివాస్, నరసింహ, రమేష్, దానయ్య, సందీప్ పాల్గొన్నారు.

## 'ప్రత్యేక' పాలనలో పడకేసిన పల్లెలు..

(మొదటి పేజీ తరువాయి)

సర్పంచ్ ఎన్నికలు వాయిదా పడటంతో గ్రామాల్లో సర్పంచ్ లేక ఎక్కడి పనులు అక్కడే కుంటుపడిపోయాయి. కాంగ్రెస్ ప్రజా పాలనలో పల్లెలన్నీ సమస్యలతో పడకేశాయి. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న గ్రామపంచాయతీ ఎన్నికలు వాయిదా పడడంతో ఆ గ్రామాలలో కనీస అవసరాలు కూడా పరిష్కారం కావడం లేదు. కార్యదర్శులు గ్రామంలోని సమస్యలు ఆర్థికపరమైనవి కావడంతో అప్పులు చేసి అనేక ఇబ్బందులకు గురవుతున్న కార్యదర్శులు ఎంతో మంది జిల్లా ఉన్నతాధికారులకు తమ గోడు వెళ్ళబోసుకుంటున్నారు. ప్రభుత్వం మాత్రం మాది ప్రజాపాలన అంటూ గొప్పలు చెప్పుకుంటున్న గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించడంలో ఘోరంగా విఫలమైందని పలు గ్రామాల ప్రజలు విమర్శలు చేస్తున్నారు. గ్రామాల్లో సర్పంచులు లేకుండా ఎలాంటి సమస్యలు పరిష్కారం కావని ప్రజలు పేర్కొంటున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీలో పాలన పూర్తిగా అస్తవ్యస్తంగా తయారైంది. తెలంగాణ సర్కార్ వెంటనే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నూతన వధూవరులకు శుభాకాంక్షలు

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:**



నార్కట్ పల్లి పట్టణానికి చెందిన ముంత మల్లేశ్వరి మల్లేష్ వారి కూతురు విజయలక్ష్మి విష్ణు వివాహ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు జాల మంజుల సైదులు యాదవ్ విచ్చేసి నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలువాయి భాస్కంరావు, రాధారపు బిక్షపతి విజయలక్ష్మి, గట్టు అశోక్, నడింపల్లి శ్రీహరి, ఢిల్లీ ఎంకన్న స్వామి, కడారి సురేందర్, రాపర్తి మోహన్, పర్యపాటి యాదగిరి, గెల్లి మల్లేశం, జాల రమేష్, జెట్టి వెంకన్న, పాల్గొన్నారు.

## 23వ వార్డులో ఉచిత వైద్య శిబిరం

**భువనగిరి ప్రతినిధి మేజర్ న్యూస్ః**



పట్టణ కేంద్రంలోని 23వ వార్డు ఇందిరానగర్ లో ఉచిత వైద్య శిబిరం బిజెపి పార్టీ సీనియర్ నాయకులు బండారు లోకేశ్వర్ ఆధ్వర్యంలో డిఎన్ఎస్ న్యూస్ ఛానల్ మెడిసిటీ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్, గౌడ్ మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డి ఎన్ ఎస్ న్యూస్ ఛానల్ మెడిసిటీ హాస్పటల్ నాయకులు బండారు లోకేశ్వర్ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు వారిని అభినందించారు ఇందిరా నగర్ ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు చాలా సంతోషకరం అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మెడిసిటీ వైద్య బృందం డా ఫైజల్, డా తేజ, డా సంఘవి సిబ్బంది ఇజాజ్, ఝాన్సీ రాణి, భాను గౌడ్, రాజు గౌడ్, సాయి సుఖేష్ రెడ్డి నిర్వహించారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు రత్నపురం బలరాం,నువ్వుల నరసింహ, ఏర్పుల శివ,బండారు శివ శంకర్,గాయపాక పృథ్వీరాజ్, కోళ్ల సుధాకర్, , గంగారం తేజ, కొండమడుగు శివ, మహమ్మద్ సాధక్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక వన భోజనాల కరపత్ర ఆవిష్కరణ

**కోదాడ, మేజర్ న్యూస్ః**



కార్తీక మాస వనభోజనాలు ఆధ్యాత్మికతకు ఐక్యతకు స్నేహభావాలకు ప్రతీకలని కోదాడ కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలో ఈనెల 16 ఆదివారం కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే కార్తీక మాస వనభోజనాల కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా కమ్మ సహోదరులంతా కార్తీక మాస ఉత్సవాల్లో ఎటువంటి తారతమ్యం లేకుండా నిర్వహించే ఈ వేడుకల్లో కమ్మ సహోదరులంతా పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నలజాల శ్రీనివాసరావు, సాదినేని అప్పారావు,ఎస్ హనుమంతరావు, కర్రీ సుబ్బారావు, మందలపు శేషు, ఉప్పుగళ్ల శ్రీను, భాగం కోటయ్య, ముత్తవరపు రామారావు, వేమూరి విద్యాసాగర్, రావెళ్ళ కృష్ణారావు, ముత్తవరపు హరిబాబు, పొందూరి రమేష్, వేమూరి విద్యాసాగర్, చిట్టిబాబు, రాంబాబు,ప్రసాద్, రామ్మోహన్ రావు, తుమ్మలపల్లి భాస్కర్, లింగా జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుదర్శన హెూమం

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:**



నార్కట్ పల్లి మండలం శివారులో ఉన్న గోపాలపల్లి గుట్టపై శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి రోహిణి నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆలయ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సుదర్శన హెూమని ఘనంగా నిర్వహించారు. అర్చకులు వేదమంత్రాలతో కత్రువులు నిర్వహించారు. హెూమం అనంతరం భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు . కార్యక్రమంలో కార్యనిర్వాణాధి కారి వెంకట్ రెడ్డి, దోసపాటి విష్ణుమూర్తి, షరాబు శ్రీను, గోపాల్,పాల్గొన్నారు.

## దుబ్బ రూపకు ఘన నివాళులు

**నలగొండ ప్రతినిధి,మేజర్ న్యూస్**



నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో శనివారం మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూప పార్థివ దేహం వద్ద క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ బురి శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి,పలువురు మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నేతలు పాల్గొని దుబ్బ రూప పార్థివ దేహానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ దుబ్బ రూప మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆమె కుటుంబానికి ఒడగా ఉంటుందని తెలిపారు. అనంతరం దేవరకొండరోడ్డులోనిస్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**బీబీనగర్,మేజర్,న్యూస్:**



మండలంలోని మహాదేవపురం గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నందు ఉన్న శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో విగ్రహ పునర్ ప్రతిష్ట సందర్భంగా శనివారం జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషనర్ హుస్సేన్ నాయక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ప్రతిష్ట లో భాగంగా హంపి పీఠాధిపతి జగద్గురువులు ఆది శంకరాచార్యులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామివారు ప్రతిష్ట లో భాగంగా దేవాలయమును సందర్శించారు.ఇందులో భాగంగా చండీ పారాయణం సప్తపది హవనం,చండీ హెూమం తదితర కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కావడపు శివారెడ్డి ఆలయ ఈవో రుద్ర వెంకటేశం,దేవాలయ ధర్మకర్త లు దండం ప్రభాకర్,క%శీ%దాడి రమణమ్మ బాల్ రెడ్డి,దండెం ప్రభాకర్ ,జస్వంతుసింగ్ ,గాండ్ల నగేష్,మునిగేళ్ల కొండల్, దేవాలయ అర్చకులు శ్రీమన్నారాయణ చార్యులు జైశ్రీరామ్ ,ఎలిమినేటి భాస్కర్ రెడ్డి,దేవాలయ మాజీ చైర్మన్ ఆకుల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్, ఆకుల ప్రభాకర్ భూపాల్ రెడ్డి,వెంగళ ప్రతాప్ రెడ్డి,ములస్వామి కందాడి వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

## గార్మి పండుగకు ఆర్థిక సహాయం

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః**



పట్టణ కేంద్రంలోని 16వ వార్డులో ని ముస్లిం సోదరులకు గార్మి పండుగ సందర్భంగా వార్డ్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మరియు పోలిశెట్టి ఫౌండేషన్ అధినేత పోలిశెట్టి అనిల్ కుమార్ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ఈ గార్మి పండుగను ముస్లిం సోదరులు జరుపుకుంటున్నారని తెలిపారు కార్యక్రమంలో వార్డుకు సంబంధించిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ విద్యా, డిజిటల్ స్కిల్లింగ్‌లో పరివర్తన కోసం బైట్ ఎక్సెల్

## సెయింట్ మేరీస్ గ్రూప్ అవగాహన ఒప్పందం

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**



బైట్ ఎక్సెల్, ఏఐ–డ్రివెన్ లెర్నింగ్ సొల్యూషన్స్‌లో ప్రత్యేకత కలిగిన ప్రముఖ ఎడ్‌టెక్ కంపెనీ, 4,000 మంది మహిళలతో సహా 11,000 మందికి పైగా విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేలా రూపొందించిన డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ మోడల్‌ను ప్రవేశపెట్టడానికి శనివారంభూధాన్ పోచంపల్లిమండల పరిధిలోని దేశ్ ముఖి గ్రామంలోని సెయింట్ మేరీస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా సంస్థ సహా వ్యవస్థాపకుడు శ్రీ చరణ్, సెయింట్ మేరీస్ విద్య సంస్థ చైర్మన్ కెవికె రావు మాట్లాడుతూఈ భాగస్వామ్యం సంప్రదాయ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల నుంచి సమగ్ర సంస్థాగత పరివర్తన వైపు తీసుకున్న కీలక ముందడుగుగా నిలుస్తుంది. ఇది తరగతి గదుల డిజిటలైజేషన్, ప్రతి సెమిస్టర్‌లో నిరంతర నైపుణ్యాభివృద్ధి, మరియు బైట్ ఎక్సెల్ యొక్క ప్రత్యేక బి క్యాప్ (అకాడెమిక్ ఇంటిగ్రేషన్ మోడల్) ద్వారా పాఠ్యాంశాల ఏకీకరణను కలిగి ఉంటుంది. ఈ సమగ్ర చొరవ సాంకేతిక పరిజ్ఞానం మరియు ఉపాధి శిక్షణను నేరుగా విద్యా వ్యవస్థలోకి తీసుకువచ్చి, విద్యార్థులు బలమైన సాంకేతిక నైపుణ్యాలు, ఉద్యోగ సిద్ధతతో పట్టభద్రులుగా అవతరించేందుకు మార్గం సుగమం చేస్తుంది. దీని ద్వారా విద్యార్థులు అభివృద్ధి చెందుతున్న టెక్ ల్యాండ్‌స్కేప్‌లో ముందుకు సాగేందుకు అవసరమైన నైపుణ్యాలను పొందగలుగుతారు. సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాభివృద్ధి , వాస్తవ ప్రపంచ సంసిద్ధతను రోజువారీ విద్యలో పొందుపరచడం ద్వారా ఆ విశ్వాసాన్ని కార్యరూపంలోకి తీసుకురావడానికి బైట్ ఎక్సెల్ తో మా భాగస్వామ్యం మాకు వీలు కల్పిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నాగారం, మేజర్ న్యూస్ః**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 56వ జన్మదిన వేడుకలను నాగారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తోడుసు లింగయ్య మాట్లాడుతూ అనునిత్యం ప్రజా శ్రేయస్సు కోసమే పాటుపడే గొప్ప వ్యక్తి మన ముఖ్యమంత్రి అని కొనియాడారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంది శ్రీను చిత్తలూరి ఎల్లయ్య చిత్తలూరి వెంకన్న బత్తుల కరుణాకర్ మంగదుడ్ల దశరథ బుక్క శ్రీను వెంకట్ రెడ్డి రాంరెడ్డి రవి మల్సూర్ బయ్యం వెంకన్న మోహన రెడ్డి నియోజకవర్గ సోషల్ మీడియా కో –ఆర్డినేటర్ కొలిపాక సాయి కుమార్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వలి నాగరాజు ఉపేందర్ లక్ష్మీకాంత్ కుమార స్వామి చంద్రశేఖర్ అక్బర్, విక్రమ్ రామ్మూర్తి పాల్గొన్నారు.

## గాయపడిన క్రీడాకారులకు తక్షణ వైద్య సేవలు అందించాం

**తుంగతుర్తి మేజర్ న్యూస్**



వెంటనే ప్రథమ చికిత్స అందించడమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తక్షణ కర్తవ్యం అని వెలుగుపల్లి పల్లె దవాఖాన డాక్టర్ విజయ్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో నిర్వహిస్తున్న 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ లోభాగంగా వైద్య బృందం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రథమ చికిత్స క్యాంపులో సేవలందించి మాట్లాడారు. క్రీడల సమయంలో గాయపడిన వారికి వెంటనే తక్షణ వైద్య సేవలందించామన్నారు. చిన్నచిన్న గాయాలు అయిన వారికి బ్యాండేజీలు,డ్రెస్సింగ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట హెల్త్ అసిస్టెంట్ నరసింహాచారి,ఏఎన్ఎంలు సరిత,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**దేవరకొండ, మేజర్ న్యూస్ః**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి  పుట్టినరోజు సందర్భంగా దేవరకొండ దేవరకొండ పట్టణంలో వృద్ధాశ్రమంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ  చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడ సైదులు, దేవరకొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముకోరోజు రాజు, మోతిలాల్, దుబ్బచరణ్ ,సాగర్ నాయక్, కుమార్ నాయక్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమంలో మేడ సైదులు మాట్లాడుతూ  తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఒక రోల్ మోడల్ గా రైసిం గ్ నినాదంతో ముందుకు వెళ్తున్న రేవంత్ రెడ్డి  పుట్టినరోజు సందర్భంగా పండ్లు పంచడం ఆయన పేరుమీద సేవా కార్యక్రమాలు చేయడం మాకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన చెప్పారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

**మోటకొండూర్, మేజర్ న్యూస్ః**



మండల పరిధిలోని చాడ గ్రామంలో మంగళవారం పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణకు  టీకాల కార్యక్రమం మండల పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో  ప్రారంభించారు .నాలుగు నెలల పైబడిన ఆవులు, గేదెలకుమొత్తం సుమారుగా 450 పశువులకు టీకాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ పాడి రైతులు పశువులకు జబ్బు వచ్చిన వెంటనే గ్రహించవలసి ఉంటుందని టీకాలు వేస్తే జబ్బులు రాకుండా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ చాడ సుకునందన్ రెడ్డి వీరబోయిన మహేందర్ యాదవ్ ఎం అనిత ఎల్ఎస్ఎ, ఎండి. అంజాద్, గోపాలమిత్ర వేణు రెడ్డి, కుమారస్వామి, వెంకటేష్, అనిల్ రైతులు పబ్బత్ శ్రీధర్ రెడ్డి సోమిరెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీలలో ఆక్స్ఫర్డ్ విద్యార్థుల ప్రతిభ

**నాగార్జునసాగర్ ,మేజర్ న్యూస్ః**




స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ నలగొండ సంస్థ నిర్వహించిన నల్లగొండ జిల్లా స్థాయి కరాటే టోర్నమెంట్ కం సెలక్షన్స్ లో నాగార్జునసాగర్ స్కూల్ ఆఫ్ ఆక్స్ఫర్డ్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచారని ప్రిన్సిపాల్ ఏ శివకుమార్ తెలిపారు. ఈనెల 7వ తారీకున నల్లగొండ మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి కరాటే టోర్నమెంట్లో అండర్ 17 –80 కిలోల విభాగంలో సయ్యద్ అబ్దుల్ ముసాఫిర్ బంగారు పతకం, అండర్ 17–68 కిలోల విభాగంలో ఎస్ వి ఎన్ ఎం కృష్ణ సాయి బంగారు పతకం, అండర్ 14– 35 కిలోల విభాగంలో బణావత్ వెంకటేష్ సిల్వర్ పతకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఏ. శివకుమార్, కరస్పాండెంట్ కె నకులరావు, కరాటే మాస్టర్ వెంకట్, స్కూల్ ఆఫ్ ఆక్స్ఫర్డ్ ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## నెరవేరిన  నారాయణపురం గ్రామ ప్రజల దశాబ్దాల కల

**నడిగూడెం, మేజర్ న్యూస్ :**



మండలం లోని నారాయణపురం నుండి వల్లాపురం గ్రామానికి వెళ్లే బిటి  రోడ్డు కొన్ని సంవత్సరాల క్రితం నుండి నారాయణపురం గ్రామ శివారు వరకు అనేక గుంతలు ఏర్పడి గ్రామ ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. నారాయణపురం (కేపీ గూడెం ) గ్రామ ప్రజలకు ఎన్నికల ముందు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి  బీటీ రోడ్డు నిర్మాణం చేపిస్తానని గ్రామ ప్రజలకు మాటిచ్చారు. ప్రజలకు ఇచ్చిన మాట మేరకు  కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రోడ్డు నిర్మాణానికి రూ.  2 కోట్ల 30 లక్షలు నిధులు మంజూరు చేసి బీటి రోడ్డు నిర్మాణంతో పాటు ఇరువైపులా డ్రైనేజీ ఏర్పాటు పూర్తి చేయించారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంతో నారాయణపురం గ్రామ ప్రజల కలనెరవేరిందని సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ వెంకటరెడ్డి శనివారం పత్రికలకు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీరారెడ్డి  కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

**మోత్కూర్, మేజర్ న్యూస్:**



మండలంలోని పాలడుగు గ్రామంలో శివశంకర్ పాల ఉత్పత్తిదారుల సంఘం వారి ఆధ్వర్యంలో గోపాల మిత్ర పశువైద్యుల సారథ్యంతో క్యాంప్ నిర్వహించి ఆవులు,గేదెలకు గాలికుంటూ టీకాలు వేశారు. గత కొన్ని రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాల వలన నేల జాలువారి పశువులు నీళ్లలో మేత మేస్తుండడం, వాతావరణ మార్పుల మూలంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గాలికుంటూ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మెన్ ఎడ్ల భగవంత్,రైతులు బర్ల రవీందర్ రెడ్డి, ముక్కముల మత్స్యగిరి, కొన్న నాగార్జున, బరిగేల శేఖర్,పంగ శ్రీకాంత్, కొసన రవి,ముప్పిడి శ్రీను,గోపాలమిత్ర పశు వైద్యులు దొండ శ్రీను, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మౌలిక సమస్యలు పరిష్కరించాలి

**చిన్వెంల,మేజర్ న్యూస్.**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న మౌలిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చివ్వెంల మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ పిలుపులో భాగంగా చివ్వెంల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సౌకర్యాలు మెరుగుపరచాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమావేశ మందిరాన్ని నిర్మాణం చేయాలన్నారు. రోగులు తాగటానికి మంచినీళ్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. చివ్వెంల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి ఒక్క అటెండర్ ఉండటం వల్ల రక్షణ కరువైందని ప్రభుత్వం వెంటనే మరొక అటెండర్ ను నియామకం చేయాలన్నారుప్రభుత్వ ఆసుపత్రిలో జనరేటర్ సౌకర్యం లేకపోవడంతో రోగులకు ఇబ్బంది జరుగుతుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐదు పడకలు మాత్రమే ఉన్నాయని దానిని 50 పడకల ఆసుపత్రిగా డెవలప్ చేయాలన్నారు.



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు వైద్యం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బచ్చల కూర రామ్ చరణ్, సిపిఎం మండల కార్యదర్శి ఇట్ట మల్ల స్టాలిన్, వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు బొప్పాని సులేమాన్, రిటైర్డ్ తాసిల్దార్ పెరుమాండ్ల రాజారావు, సిఐటియు జిల్లా నాయకులు వేల్పుల అమ్మయ్య పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలదారులకు అన్నదాన కార్యక్రమం

**మునుగోడు,మేజర్ న్యూస్:**



కులమత బేధాలు లేకుండా అందరూ సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలనీ మునుగోడు మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ అన్వర్ అన్నారు. శనివారం మునుగోడు మండల కేంద్రంలో అయ్యప్ప మాలధారులకు ప్రతి సంవత్సరం లాగ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.అనంతరం అయ్యప్ప స్వాములు అన్నదానం చేసిన అన్వర్ ను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై ఇరుగు రవి, మాజీ సర్పంచులు మిర్యాల వెంకన్న, పందుల నరసింహ, పాల్వాయి జితేందర్ రెడ్డి, ఎండి గాలీబ్, ఎండి గౌస్, ఎండి కాలెడ్,తాజుద్దీన్, ఉమర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు. .

## పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్‌లు వెంటనే విడుదల చేయాలి

**అడ్డగూడూర్,మేజర్ న్యూస్ః**




యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లు ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలని, ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలు నిరవధిక బందు పాటిస్తున్న ప్రభుత్వం స్పందించకుండా విజిలెన్స్ దాడులు చేస్తా అనటం సిగ్గుచేటని రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తూ అడ్డగూడూరు మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి ఫీజ్ బకాయిల కోసం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బిక్షాటన చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ స్కాలర్షిప్ల విడుదల చేయకుండా ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు 8 వేల కోట్ల ఫీజు బకాయిల వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో విద్యార్థి లోకంతో మంత్రుల నివాసాలు ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు చిప్పలపల్లి వంశీ కుమార్,బెల్లి శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు తరాల మధు సాయికుమార్ బన్నీ, సన్నీ, అఖిల్, లక్ష్మీ సాయి,ముకేష్, తదితరులు పాల్గొన్నారు.

## వెలిశయ్య మృతి సిపిఎంకు తీరని లోటు

**చివ్వెంల,మేజర్ న్యూస్ః**



సిపిఎం నాయకులు బుర్రి వెలిశయ్య మృతి సిపిఎం కు తీరని లోటు అని సిపి ఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుమట్టి వల్లి సైదులు అన్నారు. శనివారం చివ్వెం ల మండల కేంద్రంలో సిపిఎం నాయకులు బుర్రి వెలిశయ్య (60) అనారోగ్యంతో బాధపడుతూమృతిచెందారు.ఆయన మృతదేహాన్ని సందర్శించి అరుణ పతాకాన్ని కప్పి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్య దర్శి ఇట్టమల్ల స్టాలిన్, సిపిఎం మండల కమిటీ సభ్యులు బొప్పానిసులేమాన్, బచ్చల కూర రామ్ చరణ్, రిటైర్డ్ తాసిల్దార్ సిపిఎం అభిమాని నాయకులు పెరు మాండ్ల రాజారావు , వేల్పుల అమ్మయ్య, కార్మికులు కొండేటి ఏసు, బుర్రి నవీన్, ఏర్పుల వీరయ్య, గుగులోతు వెంకన్న పాల్గొన్నారు.

## పాఠశాల గేటు ప్రారంభించిన పూర్వ విద్యార్థులు

**చిట్యాల, మేజర్ న్యూస్ః**



చిట్యాల మండలం పెద్దకాపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన గేటు , ఆర్చ్ ని 1985-86 ఎస్ ఎస్ స్సి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు నిర్మించారు. చదువుకున్న పాఠశాలలకు తమ వంతు సహాయ సహకారాలు చేయడం అనేది చాలా గొప్ప విషయమని శనివారం గేట్ ప్రారంభించిన అనంతరం గ్రామానికిచెందిన ప్రముఖులు , ఉపాధ్యాయులు విద్యార్థులు వారందరికీ శాలువల తో సన్మానించారు.ప్రారంభ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎన్నారై కోయగుర శ్రీనివాస్ గౌడ్, ఎలక్ట్రికల్ ఏఈ ఎద్దుల ప్రభాకర్ రెడ్డి, డి.ఎస్.పి సప్పిడి మోహన్ రెడ్డి, పొట్లపల్లి వెంకన్న, సప్పిడి సినారెడ్డి,ఏర్పుల యాదయ్య, వరికుప్పల మల్లేష్,గంగపురం భాస్కర్ ,పొట్ట శ్రీనివాస్, కోటా రాంబాబు, గుర్రం వెంకటేష్ ,ప్రధానోపాధ్యాయులు పి .శ్రీధర్ ఉపాధ్యాయులు లుకేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు తాటి చంద్రమౌళి,మాజీ సర్పంచ్ మర్రి జలంధర్ రెడ్డి, నీలకంఠం నరేష్, ఆవుల జానయ్య, ఏర్పుల రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రీడా పోటీలు ప్రారంభం

**చౌటుప్పల్,మేజర్ న్యూస్ :**



శ్రీ చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి ఎస్ రావు స్మారక వార్షిక క్రీడ సమ్మేళనం బ్రాంచ్ స్థాయి పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా విద్యాసంస్థల ఏజీఎం సతీష్ హాజరై సమ్మేళనాన్ని ప్రారంభించి మాట్లాడారు. విద్యతో పాటు క్రీడలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి,నాయకత్వ లక్షణాల పెంపుదలకు ముఖ్య భూమిక పోషిస్తాయని అన్నారు. ప్రతి విద్యార్థి క్రీడల్లో చురుగ్గా పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల స్కూల్స్ గేమ్ ఫెడరేషన్ కార్యదర్శి ఏ లింగయ్య హాజరై మాట్లాడారు. క్రీడలు జట్టుగా పనిచేయడం సహనం పెంపొందించడం, క్రమశిక్షణ అలవాటు చేయడం వంటి విలువలు నేర్పుతాయని అన్నారు. విద్యార్థులకు ప్రతిభను ప్రదర్శించేందుకు ఇది మంచి వేదిక అని తెలిపారు. కార్యక్రమంలో రీజినల్ ఇన్చార్జ్ ఎం వెంకట్ రెడ్డి, ప్రధానోపాధ్యారాలి శ్వేతా బన్స్, జోనల్ పిఈటి అయోధ్య, అకాడమిక్ డీన్ దుర్గాప్రసాద్, ఏవో గోపీచంద్, పరవేశ్వరి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

**బీబీనగర్,మేజర్,న్యూస్:**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపు ఖాయమని శ్రీకృష్ణ యాదవ సంఘం మండల అధ్యక్షుడు గండు బస్వయ్య యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.శనివారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా నవీన్ యాదవ్ తో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జంగమ్మ మృతి బాధాకరం

**చింతపల్లి, మేజర్ న్యూస్ః**

చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన అనంతుల. జంగమ్మ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల. వెంకట్ రెడ్డి అన్నారు.శనివారం గొల్లపల్లి గ్రామంలో జంగమ్మ మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామస్తులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## యువత అమరుల త్యాగాలను స్మరిస్తూ ముందుకు పోవాలి

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**



యువత అమరుల త్యాగాలను స్మరిస్తూ ముందుకు వెళ్లాలని మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య పేర్కొన్నారు.శనివారం పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో పంతంగి గ్రామానికి చెందిన కాంగ్రెస్ అమరవీరుడు బోయ అంజయ్య 38వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నేతలు నివాళులు అర్పించారు.కార్యక్రమంలో పుర మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, నియోజవర్గ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్,మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నరసింహ, మాజీ కాంగ్రెస్పట్టణ కమిటీ అధ్యక్షుడు మోగుదాల రమేష్ గౌడ్,కాసర్ల శ్రీనివాసరెడ్డి,అర్ధ వెంకటరెడ్డి, బోయ రామచందర్, ఏఎంసీ డైరెక్టర్లు బోయ వెంకట్, ఎండి గౌస్ ఖాన్, బత్తుల విప్లవ కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, మాధగోని శేఖర్, ఖయ్యూం నరసింహ, శ్రీనివాస్,అరవింద్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నూతన భవనం నిర్మించాలి

**నూతనకల్, మేజర్ న్యూస్ః**

మండల కేంద్రంలో శిథిలావస్థకు చేరిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పునర్నిర్మాణం చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పులుసు సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలపై తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం శిథిలావస్థలోకి చేరడంతో స్లాబ్ కింది భాగంలో పెచ్చులు ఊడి పడుతున్నాయని అన్నారు.దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేవన్నారు. పిల్లల డాక్టర్, ఆర్థోపెటిక్ డాక్టర్ ను వెంటనే నియమించాలని కోరారు.. రోగులు తాగటానికి మంచినీళ్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దయాలసిస్ సెంటర్ ను ప్రారంభించాలన్నారుప్రభుత్వ ఆసుపత్రిలోజనరేటర్ సౌకర్యంలేకపోవడంతో రోగులకు ఇబ్బంది జరుగుతుందన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను 100 పడకల ఆసుపత్రిగా



డెవలప్ చేయాలన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు వైద్యం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు అంజపల్లి లక్ష్మయ్య,పులసరి వెంకట ముత్యం, నాయకులు గాజుల జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## రొమ్ముల లక్ష్మయ్యకు నివాళులు

**మునుగోడు,మేజర్ న్యూస్:**

మండలంలోని గూడాపూర్ గ్రామానికి చెందిన రొమ్ముల లక్ష్మయ్య శనివారం అకస్మాత్తుగా మృతి చెందారు.విషయం తెలుసుకున్న సిపిఐ పార్టీ జిల్లా నాయకుడు దండు యాదయ్య రొమ్ముల లక్ష్మయ్య పార్థివ దేహానికి సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించినారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించి తన ప్రగాఢ సానుభూతినీ తెలిపారు. ఈ కార్య క్రమంలో సీపీఐ రైతు సంఘం మండల అధ్యక్షుడు మందుల పాండు, రొమ్ముల రవి,రొమ్ముల నాగరాజు, రొమ్ముల చిన్న యాదయ్య, దండు కన్నయ్య, రొమ్ముల సైదులు, సంజీవ, శంకరయ్య, రొమ్ముల యాదయ్య పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

**మర్రిగూడ ,మేజర్ న్యూస్:**



మండలంలోని అజిలాపురం గ్రామానికి చెందిన మాధగోని వెంకటేష్ గౌడ్ (38)మాల్ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఇంటి వద్ద విద్యుత్ షాక్కు గురై మృతి చెందారు. భవన్ పై ఉన్న విద్యుత్ తీగలు క్రిందకు ఉండటంతోనే ఈ ప్రమాదం జరిగిందనిస్థానికులు పేర్కొంటున్నారు. ఇది విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం తోటే జరి గిందని మృతుని కుటుంబ సభ్యులు స్నేహితులు ఆరోపిస్తూ హైదరాబాద్ -నాగార్జునసాగర్ హైవేపై బైఠాయించి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. మృతుడు వెంకటేష్ కు ముగ్గురు పిల్లలు వారు ఏడుస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. దీంతో అజిలాపురం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**నూతనకల్, మేజర్ న్యూస్ః**



సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈనెల 28,29,30 తేదీలలో జరిగే కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బత్తుల జనార్ధన్ గౌడ్ కోరారు.శనివారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో మహాసభల కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడుతూ గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రతి ఒక్కరు పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కందాల శంకర్ రెడ్డి, సైదులు,గీత కార్మిక సంఘం నాయకులు తొట్ల అచ్చయ్య, లింగయ్య,శ్రీను,హరీష్, పులుసు లింగయ్య, ముత్తయ్య, రమేష్, గునుగంటి మల్లయ్య, లింగయ్య, శేఖర్,రాములు,దపుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు జాగ్రత్తలు పాటించాలి

**నేరేడుచర్ల, మేజర్ న్యూస్ః**



ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నేరేడుచర్ల -1లో గర్భిణీలకు పోషకాహారం, శారీరక, మానసిక ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. పాలు, గుడ్లు, పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు మొలకలు డ్రై ఫ్రూట్స్ ఇలా పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల బిడ్డ ఎదుగుదల బాగుంటుందన్నారు. అదే సమయంలో మానసికంగా కూడా చాలా దృఢంగా ఉండాలన్నారు. ఫోను లాప్టాప్ లాంటి రేడియేషన్కు సంబంధించిన వాటికి దూరంగా ఉండాలన్నారు. ఎక్కువ సమయం యోగ మెడిటేషన్ , ప్రకృతికి దగ్గరగా ఉంటూ ఆరోగ్య కేంద్రంలో ఎప్పటికప్పుడు సూచనల మేరకు చెకప్ చేయించుకుంటూ వ్యాక్సినేషన్లు వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎమ్ పుష్పవతి ,రేణుక, ఆశా వర్కర్ పావని సీతమ్మ ఎంతో మంది గర్భిణీ స్త్రీలు, చంటిపిల్ల తల్లులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీసీఐ పత్తి కొనుగోళ్లలో ఆంక్షలు తొలగించాలి

**ఆలేరు,మేజర్ న్యూస్ :**



సీసీఐ పత్తి కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులకు గురి చేసే ఆంక్షలను వెంటనే తొలగించాలని, కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఏ.ఐ.కే.ఎం.ఎస్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ డిమాండ్ చేశారు.శనివారం ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలో పత్తి రైతు బొడ్డు మహేందర్ చేనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల మనుగడకు అడ్డంకిగా వ్యవహరిస్తోందని తీవ్రంగా విమర్శించారు.సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించడమే కాకుండా,పత్తి రైతులను ఉద్దేశపూర్వకంగాఇబ్బందులకు గురిచేసేలా అనేక నిబంధనలు పెట్టారుకొనుగోలు ముందు కపాస్ కిసాన్ యాప్ద్వారా స్లాట్బుకింగ్ తప్పనిసరిచేశారు.కానీ నేటికీ గ్రామీణ రైతుల్లో చాలామందికి టచ్ఫోన్ సౌకర్యం లేకపోవడంతో స్లాట్ బుకింగ్లో సిగ్నల్,ఓటీపీ సమస్యలు ఎదురవుతున్నాయి.అంతేకాకుండా ఈ యాప్ గురించి ప్రభుత్వం ఎలాంటి అవగాహన కల్పించలేదు అని పేర్కొన్నారు. అసీసీఐ అధికారులు 10 శాతం తేమ శాతం మాత్రమే అనుమతిస్తూ,మిగతా పత్తిని తిరస్కరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్,రైతు సంఘం మండల కార్యదర్శి పిక్క గణేష్,గ్యార భాస్కర్,పత్తి రైతు బొడ్డు మహేందర్, కవిత,దడిగ అంజయ్య,కడకంచి మంగ,నోముల మమత,బండి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో బడుగు నిఖిత అద్భుత నృత్య ప్రదర్శన

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పుణ్యక్షేత్రం తిరుపతిలో భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శనివారం జరిగిన సంగీత అన్నమయ్య నృత్యోత్సవం 2025 లో పోచంపల్లి పట్టణానికి చెందిన శ్రీదేవి నృత్యాలయ ట్రైనర్ శాస్త్రీయ కూచిపూడి నృత్య కళాకారిణి బడుగు నిఖిత తన అద్భుత నృత్య ప్రదర్శనతో అందరిని ఎంతగానో ముగ్ధులను చేసి ముఖ్య అతిథులచేత అభినందనలు ప్రశంసలు అందు కుంది.2012 సిలికాన్ ఆంధ్ర పేరుతో ప్రపంచవ్యాప్తంగా హైదరాబాదులో 5700 మంది కూచిపూడి నృత్య కళాకారులచే నిర్వహించిన కార్యక్రమంలో నిఖిత పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సర్టిఫికెట్ పొందింది. 2018 సంవత్సరంలో త్యాగరాజ గానసభలో జరిగిన సంగీత నృత్య కార్యక్రమంలో నిఖిత అసాధారణ ప్రదర్శనకు గాను జ్ఞానపీఠ అవార్డు గ్రహీత తెలుగు సినీ గేయ రచయిత డాక్టర్ సి.నారాయణరెడ్డిచే గొప్ప ప్రశంస దీవెనలతో పాటు సన్మానం అందుకుంది. సిబిఐ డైరెక్టర్ అతుల్ వర్మ, కమిషనర్ ఆఫ్ పోలీస్ సివి ఆనంద్ సమక్షంలో నికిత అద్భుత నాట్య ప్రదర్శనను చూసి మురిసిపోయి సన్మానించారు.

## మూసి నదిలో గల్లంతైన విద్యార్థిని

**నేరేడుచర్ల, మేజర్ న్యూస్**



నేరేడుచర్ల మండలం సోమారం గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ లో 8వ తరగతి చదువుతున్న కొమరాజు కాశయ్య కుమార్తె సుస్మిత(13),4వ తరగతి చదువుతున్న అశ్విని, దీక్షితతో కలిసి శనివారం మధ్యాహ్నం 2.30 గంటలకు సోమప్ప దేవాలయం వెనుక ఉన్న మూసి నదిలోకి ఈతకు వెళ్ళగా సుస్మిత మూసి నదిలో గల్లంతైనట్లు శనివారం నేరేడుచర్ల ఎస్ఐ ఎ. రవీందర్ తెలిపారు. మిగతా ఇద్దరు పిల్లలు క్షేమంగా ఉన్నారని, గల్లంతైన సుష్మిత కోసం రిస్క్ టీమ్, సాయంతో గాలింపు చర్యలు చేపట్టినట్లు పాలక వీడు ఎస్ఐ చెప్పారు.

## సిఐటియు మండల మహాసభ

**మేళ్లచెరువు మేజర్ న్యూస్:**




మండల కేంద్రంలో సిఐటియు నాలుగో మండల మహాసభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను మాట్లాడారు. ఈ మహాసభల్లో పాల్గొన్న సిఐటియు నాయకులు వట్టేపు సైదులు,సాదు వెంకన్న, ప్రియాంక, తీగల శ్రీను. పాల్గొన్నారు. మండల కన్వీనర్ గా వట్టేపు సైదులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన రాము నాయక్

**తుంగతుర్తి మేజర్ న్యూస్**



గుడి తండా గ్రామనివాసి అయిన రాము నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరారు .గ్రామశాఖ అధ్యక్షులు గుగులోతు జయపాల్ నాయక్ కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి పార్టీలో ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల ఉపాధ్యక్షులు మారగాని వెంకటయ్య, మండల ఎస్టీసెల్ అధ్యక్షులు బానోతు వెంకన్న, సీనియర్ నాయకులు రాంసింగ్, పూల నాయక్, దాన్ సింగ్, రవీందర్ సింగ్, యువనాయకులు రవినాయక్, మహేందర్ పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రాలకే పరిమితమైన యువజన ఉత్సవాలు

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః**

రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా నిర్వహిస్తున్న యువజన ఉత్సవాలను ఒక జిల్లా కేంద్రానికే పరిమితం కాకుండా మండలాల వారీగా గ్రామాల వారీగా నిర్వహించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, మండల కార్యదర్శి గడ్డం వెంకటేష్, మెట్టు శ్రవణ్ డిమాండ్ చేశారు. మండల అధ్యక్షులు శానగొండ రాము అధ్యక్షతన జరిగిన మండల జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యువజన ఉత్సవాల పేరుతోటి నిధులు కేటాయించి కేవలం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నారు.గ్రామాలలో ఉన్నటువంటి క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీయాలంటే మండల కేంద్రాలలో గ్రామీణ స్థాయిలో యువజన ఉత్సవాలు జరపాలని వారు సూచించారు. యువజన ఉత్సవాలు నిర్వహిస్తున్న తరుణంలో గ్రామాలలో ఉన్న యువజన సంఘాలకు సమాచారం అందజేస్తే గ్రామీణ స్థాయి క్రీడలను క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ఉంటుందని దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి నిర్వహించవలసిన అవసరం ఉందని వారు అన్నారు. వీరితోపాటు జిల్లా కమిటీ సభ్యులు బొడిగే వెంకటేష్,



రాన్నపేట మండల నాయకులు గుండాల అనిల్, తాటిపాముల నవీన్,ఎర్ర భిక్షపతి, మేడి మహేష్ ,కొమ్ము నరేష్,గట్టు జ్యోతిబసు,కొమ్ము నరేష్, కునురు నరేష్,మచ్చ నరేష్ సైదులు,గట్టు. సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి అమ్మవారికి అభిషేకం

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః**



స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శనివారం మృగశిర నక్షత్రం పురస్కరించుకొని శ్రీ పద్మావతి అమ్మవారికి అభిషేకాన్ని అర్చక స్వాములు ఘనంగా నిర్వహించారు అనంతరం అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మనీ మయ శోభిత స్వర్ణభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా ఆలంకరించి సహస్ర నామార్చన ఘనంగా నిర్వహించారు అదేవిధంగా స్వామి వారి నిత్య కళ్యాణం అంగరంగ వైభవంగా అర్చక స్వాములు నిర్వహించారు భక్తులు స్వామివారి కళ్యాణాన్ని కనులారా తిలకించారు.

## సీఎం రేవంత్ రెడ్డి వేద ఆశీర్వచనం చేసిన యాదాద్రి అర్చకులు

**యాదగిరి కొండ, మేజర్ న్యూస్ః**





యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో సీఎం రేవంత్ రెడ్డి పేరున పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు..సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం తరుపున ఆలయ అర్చకులు, అధికారులు ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆలయంలోని లక్ష్మీ నరసింహుడి వద్ద సీఎం రేవంత్ రెడ్డి గోత్ర నామాలతో పూజలు చేశారు.స్వామి వారి తీర్థ ప్రసాదాలను ఆలయ అధికారులు సీఎం క్యాంప్ కార్యాలయానికి పంపారు. ఆలయ అర్చకులు ఆశీస్సులు అందజేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శివయ్యకు ప్రత్యేక పూజలు

వలిగొండ మేజర్ న్యూస్



మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు సీఎం జన్మదిన సందర్భంగా మండల పరిధిలోని సంగెం గ్రామంలో ని భీమ లింగం శివయ్య వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి బత్తిని సహదేవ్ కాసుల వెంకన్న గౌడ్ బద్దం సంజీవరెడ్డి చిలుగురి సత్తిరెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ సత్యనారాయణ జంగారెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు బత్తిని వరుణ్ గౌడ్, మైసొల్ల ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ

**మోత్కూర్, మేజర్ న్యూస్:**



వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలనే జీవో 34 ను అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పి ఆర్ డి) జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ అన్నారు.నవంబర్ 10న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం ఆధ్వర్యంలో శనివారం వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలోఎన్ పి ఆర్ డి భువనగిరి డివిజన్ ప్రధాన కార్యదర్శి గడ్డం యాదగిరి, మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్రవెల్లి నాగేశ్వర్, మహిళా కన్వీనర్ మంజుల,అప్పల యాదగిరి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వైష్ణవికి త్రిడీ ఆర్ట్స్‌లో బహుమతి

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ః**



హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి “కళా ఉత్సవ్ 2025 “ లో జిల్లా పరిషత్ పాఠశాల లింగోజీగూడెం పదవతరగతివిద్యార్థి వైష్ణవి. విజువల్ ఆర్ట్స్ 3డి లో కన్సో లేషన్ బహుమతి పొందారు. ఈపోటీలో రాష్ర స్థాయి లో 31 జిల్లాల నుండి 31 మం ది విద్యార్థులు హాజరయ్యా రు. బాలికల చదువు, రక్షణ అంశాలపైమట్టితో తయారు చేసిన ప్రతిమకు అక్కడి అధికారుల ప్రశంశలు లభించాయి. విద్యార్థి కే.వైష్ణవికి గైడ్ టీచర్ గా బయో సైన్స్ ఉపాధ్యాయులుఅరుణ వ్యవహరించారు. ప్రధానో పాధ్యాయులు కూరెళ్ల శ్రీనివాస్ ప్రోత్సాహంతో రాష్ట్రస్థాయిలో కన్సోలేషన్ బహు మతి లభించినందుకు విద్యార్థి కే వైష్ణవి ఆనందం వ్యక్తం చేశారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**మోత్కూర్, మేజర్ న్యూస్:**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మలిపెద్ది మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, సమీర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ,అన్నెపు పద్మ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సందీప్,కుర్మిళ్ళ ప్రమీల, పి స్వామి రాయుడు,పల్లపు సమ్మయ్య, గుండు శ్రీను,శేఖర చారి, ఉయ్యాల అంజయ్య, దుర్గయ్య, అవిశెట్టి కిరణ్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీర్ల అయిలయ్య

**యాదగిరిగుట్ట మేజర్ న్యూస్ః**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇతర ఎమ్మెల్యేలతో కలిసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాదులో జరిగిన ఓ ప్రైవేట్ ఫంక్షన్ లో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## తండా ప్రజల వద్దకే రేషన్ బియ్యం

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః**

ములకలపల్లి రేషన్ షాపు నుండి ప్రతి నెల 2 కిలో మీటర్ల దూరం వెళ్లి రేషన్ బియ్యం తీసుకొచ్చుకోవడం ఇబ్బందిగా ఉందని గుర్తించిన జిల్లా కలెక్టర్ హనుమంత రావు.తండ వాసుల ఇబ్బంది గుర్తించి ముల్కలపల్లి రేషన్ షాపు నుండిజేతురం తండా, గొల్లగుడెం రేషన్ షాపు నుండి రామోజీ నాయక్ తండ వాసుల నిమిత్తం వారి తండ లలో సబ్ సెంటర్ లను ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి సబ్ సెంటర్ ఏర్పాటు చేసినందుకు గాను తండ వాసు లు జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ముగిసిన జిల్లా స్థాయి క్రీడలు





నాగార్జునసాగర్,మేజర్ న్యూస్ః
స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాలలో ఈనెల 6న పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైన అండర్ 17 విభాగ జిల్లాస్థాయి క్రీడా పోటీలు శనివారం తో ముగిశాయి. ఈ కార్యక్రమానికి ప్రాంతీ య సమన్వయ అధికారి స్వప్న, ఎంఈఓ తరిరాము ముఖ్య అతిథులుగా విచ్చేసి గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. వివిధ విభాగాల్లో గెలుపొందిన జట్లు, క్రీడాకారుల వివరాలు. కబడ్డీలో అనంతరం జట్టు ప్రథమ, నేరేడుచర్ల జట్టు ద్వితీయ బహుమతిని సాధించింది. కోకోలో కొల్లి ముంతల పాడు జట్టు ప్రథమ నాగార్జున సాగర్ జట్టు ద్వితీయ బహుమతిని సాధించింది. వాలీబాల్ లో అనంతారం జట్టు ప్రథమ, పోచంపల్లి జట్టు ద్వితీయ బహుమతిని సాధించాయి. టెన్ని కాయిట్ లో అనంతారం జట్టు ప్రథమ మునుగోడు జట్టు ద్వితీయ బహుమతిని సాధించింది. చెస్‌లో అనంతారంజట్టు ప్రథమ, నాగార్జున సాగర్‌జట్టు ద్వితీయ బహుమతిని సాధించాయి.ఇక అథ్లెటిక్స్ విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో నాగార్జునసాగర్ కు చెందిన ఎం గణేష్ ప్రథమ, నేరేడుచర్లకు చెందిన ఎస్ హేమంత్ ద్వితీయ, అనంతారంకు చెందిన ఆనంద్ తృతీయ బహుమతి సాధించారు. 200 మీటర్ల పరుగు పందెంలో నాగార్జున సాగర్‌కు చెందిన ఎం గణేష్ ప్రథమ అనంతరం కు చెందిన కే ఆనంద్ ద్వితీయ పోచంపల్లి కి చెందిన డి పవన్ తృతీయ బహుమతి సాధించారు. 400 మీటర్ల పరుగు పందెంలో అనంతారం కు చెందిన కే ఆనంద్ ప్రథమ జే వికేష్ ద్వితీయ పోచంపల్లికి చెందిన పవన్ తృతీయ బహుమతులు సాధించారు. 800 మీటర్ల పరుగు పందెంలో అనంతరంకుచెందినబన్నీ ప్రథమవికేష్ ద్వితీయ నాగార్జున సాగర్ కు చెందిన రంజిత్ తృతీయ బహుమతులు సాధించారు. 1500 మీటం ల్లలో అనంతరం కు చెందిన జె.వికేష్ ప్రథమ నాగారంకు చెందిన పి అనిల్ ద్వితీ య పోచంపల్లికి చెందిన దత్త సాయి తృతీయ బహుమతులు సాధించారు. లాంగ్ జంప్ మూసికి చెందిన బాణవత్ చంద్ర ప్రథమ అనంతారం కు చెందిన జై వికేష్ ద్వితీయ పోచంపల్లికి చెందిన చంటి తృతీయ బహుమతులు సాధిం చారు. హై జంప్ కొల్లి ముంతల పాడుకు చెందిన అరవింద్ ప్రథమ మును గోడు కు చెందిన ఎం శివ ద్వితీయ ఆత్మకూరుకు చెందిన శివ చరణ్ తృతీయ బహుమతులు సాధించారు. షాట్ పుట్ అనంతారంకు చెందిన ఎస్ అరవింద్ ప్రథమ ఆత్మకూరుకు చెందిన జస్వంత్ ద్వితీయ నేరేడుచర్లకు శ్రీను తృతీయ బహు మతి సాధించారు డిస్కస్ త్రో లో అనంతరం కు చెందిన ఎస్ అరవింద్ ప్రథమ మునుగోడుకు చెందిన వినయ్ వర్ధన్ ద్వితీయ చిలుకూరుకు చెందిన అభిరామ్ తృతీయ బహుమతులు సాధించారు. దీనిలోఅనంతరం కు చెందిన జే వికేష్ వ్యక్తిగత ఛాంపియన్ షిప్ గా నిలిచాడు.

## ఎన్నికల ప్రచారంలో పెద్దగోని రమేష్ గౌడ్

చౌటుప్పల్, మేజర్ న్యూస్ః



జూబ్లీహిల్స్ ప్రచారంలో యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ భవ్య తో జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర కోఆర్డినేటర్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఇంచార్జ్ పెద్దగొని రమేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,బోరబండ డివిజన్ ఇంచార్జ్ పెద్దగోని మౌనిక గౌడ్ కలిసి గడపగడప ప్రచారం నిర్వహించడం జరిగింది. చెయ్యి గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిపించాలని కోరారు.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ప్రచారంలో పాల్గొన్న నాయకులు

నాగారం, మేజర్ న్యూస్ః



తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మందుల సామేలు ఆదేశానుసారం జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కొరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని బోరబండ మదురా నగర్ లో గడప గడపకు కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గం నేతలు ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చి బాబు,పసుపులేటి వెంకట్ రెడ్డి,కన్నెబోయిన వెంకటబిక్షం పానుగంటి నర్సింహా రెడ్డి,కొండం మల్లేష్,కడియం పరమేష్,నాతి వెంకన్న,గైగుళ్ల లింగయ్య లింగాల అంజయ్య తదితర స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం జన్మదిన సందర్భంగా పండ్లు పంపిణీ

వలిగొండ, మేజర్ న్యూస్ః



యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మైసొల్ల ప్రవీణ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించి అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి మార్కెట్ డైరెక్టర్ రాచమల్ల తిరుపతయ్య నాయకులు కాసుల వెంకన్న గౌడ్ చెరుకు శివయ్య చిలుగురి సత్తిరెడ్డి బద్దం సంజీవరెడ్డి ఎండి సయ్యద్ పాషా కీర్తి రమేష్ ప్రభు శివ వైద్య సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 14న టెండర్ వేలంపాట

కనగల్, మేజర్ న్యూస్

మండలంలోని ధర్వేశిపురం ఆలయం వద్ద వివిధ వస్తువుల విక్రయాలకు ఏడాది కాలం 2026 కల్పించుటకు ఈనెల 14న టెండర్ బహిరంగ వేలం నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ చీదేటివెంకటరెడ్డి, ఈవో నాగిరెడ్డి శు క్రవారం ఒక ప్రకటన తెలిపారు. కొబ్బరికాయలకు వేలంలో పాల్గొన్నవారు రూపాయల 10 లక్షలు, లడ్డు పులిహొర రూ. రెండు లక్షలు, పూలు పండ్లకు రూపాయలు మూడు లక్షలు, గాజుల అమ్మకాలకు రూపాయల ఒక లక్ష, ఆలయ ఫంక్షన్ కి రూపాయలు 50,000, దేవస్థానం వద్ద ఫోటోలు తీయటం గాను రూపాయలు ఇరవై వేలు చొప్పున డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని తెలిపారు. నేల 14న మధ్యాహ్నం లోపు డీడీలను ఆలయం వద్ద ఏర్పాటు చేసిన టెండర్ బాక్స్ నందు వేయాలని సూచించారు.

## ధాన్యం కొనుగోలు తీరు పరిశీలన

చౌటుప్పల్, మేజర్ న్యూస్:



శనివారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యర్డు ఏఎంసీలో ధాన్యం కొనుగోలును పరిశీలించారు. వర్షాలు ఆగిపోయిన సందర్భంగా తక్షణమే రైతులు నుంచి ధాన్యం కొనుగోలు చేసి రైతులకు త్వరగా బిల్లులు వచ్చే విధంగా చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం యాదయ్య, సిసి నరసింహ, మండల సమాఖ్య అధ్యక్షు రాలు అలివేలు కోశాధికారి శంకరమ్మ పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సిబ్బందికి ఎలాంటి డబ్బులు చెల్లించవలసిన అవసరం లేదు

యాదగిరిగుట్ట మేజర్ న్యూస్.



శనివారం రోజు కార్యనిర్వాహణాధికారి వెంకట్రావు కళ్యాణ కట్ట పరిశీలించినారు. శ్రీ స్వామివారి భక్తులు సమర్పించే తలనీలాలు చేసుకొనుటకు ఉపయోగించబడుచున్న బ్లేడ్స్ నాణ్యత విషయము పరిశీలించి, భక్తులు సమర్పించే తలనీల సమయంలో నాయి బ్రాహ్మణ సిబ్బందికి అధికంగా డబ్బులు చెల్లించమని కోరిన యెడల సంబంధికులపై చర్యలు గైకొనబడునని తీవ్రంగా హెచ్చరించి ఉన్నారు. కళ్యాణకట్ట హాల్ నందు భక్తులు నాయి బ్రాహ్మణ సిబ్బందికి ఎలాంటి డబ్బులు చెల్లించవలసిన అవసరం లేదని సూచిక బోర్డు ఏర్పాటు చేయమని సంబంధిత అధికారులను ఆదేశించడమైనది.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..

నూతనకల్,మేజర్ న్యూస్ః



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల పరిధిలోని లింగంపల్లి ఎక్స్ రోడ్డు వద్ద శనివారం తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేకులను కట్ చేసి మితాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దరిపెల్లి వీరన్న, బండపల్లి సాగర్,మిర్యాల గ్రామ శాఖ అధ్యక్షులు మన్నెం దశరథ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,నాయకులు సామ సుధాకర్ రెడ్డి,ఇరుగు కిరణ్ కుమార్,వేల్పుల వెంకట మల్లు, గుణగంటి వెంకన్న,కొరివి గంగయ్య యాదవ్,మండల కోఆర్డినేటర్ బొల్క సైదులు యాదవ్,వేల్పుల రఘు, బయ్య గణేష్,బండపల్లి మహేష్, బండపల్లి చందు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# లక్ష్యాలు ఉన్నతంగా ఉండాలి





## క్రీడల్లో గెలుపొందిన బాలికలకు బహుమతుల ప్రధానం
## జోనల్ మీట్ ముగింపు సమావేశంలో జోనల్ ఆఫీసర్ అరుణకుమారి

నడిగూడెం మేజర్ న్యూస్ :

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో చదువుతున్న బాలికలు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తూ సొసైటీకి, రాష్ట్రానికి, పాఠశాలలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తున్నారని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జోనల్ ఆఫీసర్ హెచ్. అరుణ కుమారి అన్నారు. 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ మూడు రోజులుగా నడిగూడెం గురుకుల పాఠశాలలో నిర్వహించగా శనివారం ముగిశాయి. ముగింపు సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. వేదికపై జ్యోతి ప్రజ్వలన చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ,సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ స్థాపకుడు ఎస్ ఆర్ శంకరన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అరుణ కుమారి మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో చదువుకోవటం తమ అదృష్టం అన్నారు. క్రీడల్లో పాల్గొని ప్రతిభను చాటుకోవాలని క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు.గురుకుల సొసైటీ విద్యార్థులను ప్రోత్సహించేందుకు క్రీడల్లో రాణించేలా జోనల్ స్థాయి, రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.సూర్యాపేట,నల్లగొండ జిల్లాలోని 9 పాఠశాలల విద్యార్థులు 765 మంది మూడు రోజులు వివిధ క్రీడల్లో పాల్గొని తమ నైపుణ్యాలను చాటుకున్నారని అన్నారు.స్నేహ భావాన్ని, ఐక్యమత్యాన్ని,శారీరక దారుఢ్యాన్ని పెంపొందించేందుకు క్రీడలు తోడ్పడతాయన్నారు. భవిష్యత్తులో కూడా క్రీడల్లో మరిన్ని విజయాలు సాధించాలని అందరి ప్రశంసలను పొందాలని అన్నారు. కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం గురుకులాల్లో విద్యతోపాటు క్రీడా రంగాలకు అధిక ప్రాధాన్యత నిస్తుందని తెలిపారు.క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. సర్టిఫికెట్లు అందజేశారు.జోనల్ అధికారి అరుణకుమారి, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ, తదితరులను ఈ సందర్భంగా పాఠశాల తరఫున సన్మానించారు. క్రీడలను విజయవంతం చేసిన వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో డిసిఓ, సిహెచ్.పద్మ, నడిగూడెం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, డాక్టర్ విద్యాసాగర్, ఎస్సై అజయ్ కుమార్ ఆయా పాఠశాలల ప్రధాన ఆచార్యులు అరుణ,సుష్మ,డి వెంకటేశ్వర్లు,శ్రీరామ్, వరలక్ష్మి,కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు మండల మహాసభను జయప్రదం చేయాలి

పెన్ పహాడ్, మేజర్ న్యూస్ః



ఈనెల 13న జరుగు సిఐటియు మండల మహాసభను జయప్రదం చేయాలని శనివారం మండల కేంద్రంలోని భవన నిర్మాణ కార్మికులతో కలిసి మహాసభల కరపత్రాన్ని విడుదల చేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ.మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక హక్కుల పరిరక్షణ కోసం సిఐటియు నిరంతరం పోరాడుతున్నది ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం లో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ఆయన మద్దతు దారులైన కార్పొరేట్ శక్తులను కు కట్టబెడుతున్నది అని కృష్ణ అన్నారు ఎంతో కాలంగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేస్తూ కొత్తగా నాలుగు లేబర్ కోడ్ తీసుకొచ్చింది నాలుగు లేబర్ కోడ్లు రద్దయేంతవరకు కార్మికుల పక్షాన పోరాటం చేస్తామన్నారు. ఈనెల 13న జరిగే మహాసభకు మండలంలోని ఉన్నటువంటి వివిధ రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు . రాజు నసీరుద్ద. భాష .మదర్ .శీను. నాగులు .తదితరులు పాల్గొన్నారు.

## రామాలయానికి టేకు పల్లకి బహుకరణ

హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:



మండల పరిధిలోని లింగగిరి గ్రామంలో ఉన్న రామాలయానికి గ్రామానికి చెందిన బబ్బెళ్లపాటి వెంకట రామారావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు శనివారం టేకుపల్లకి బహుకరించారు.ఆలయ సాంప్రదాయం ప్రకారం విశ్వక్సేనారాధన, పుణ్యాహ వాచనం, కంకణ ధారణ చేశారు. నూతనంగా తయారు చేయించిన పల్లకికి సంప్రోక్షణ చేసి పూలమాలలతో, మామిడి తోరణాలతో అలంకరించారు. సీతా,లక్ష్మణ సమేత రామచంద్ర స్వామి పల్లకిలో వేంచేసి దేవాలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షణ గావించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు దామోదరాచార్యులు, అరుణకుమారి, వెంకట విశ్వనాథ రావు, నాగమల్లేశ్వరి, వెంకట సాయి మహేశ్వర్, వెంకట విహిత, మిగతా భక్తులు మహిళలు పాల్గొన్నారు. దాతను స్వామివారి శేషవస్త్రం, ప్రసాదం అందించారు.

## అమరవీరుల ఆశయాల సాధనకు పోరు సాగిద్దాం

భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:




రాజ్యహింసలో,శత్రు దాడులలో అసువులు బాసిన అమర వీర యోధుల ఆశయాల సాధనకు విప్లవాన్ని అచంచల విశ్వాసంతోముందుకు నడిపిద్దామని అఖిల భారత రైతు.కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి,సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ లు రైతాంగానికి,పార్టీ శ్రేణులకు,ప్రజలకు పిలుపు నిచ్చారు.శనివారం పోచంపల్లి పట్టణంలో, దంతూరు గ్రామంలో అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ, గోరుగంటి ముత్యాలు జెండాలను ఆవిష్కరించారు.అనంతరం జరిగిన సభలో భిక్షపతి,జనార్ధన్ లు మాట్లాడుతూ,కేంద్రంలో కొలువై కూసున్న బీ జే పీ మోడీ ప్రభుత్వం సామ్రాజ్యవాద,బడా కార్పోరేట్ సంస్థల అనుకూల విధానాలను అమలు చేస్తుందని,బీజేపీ దేశ, ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టుటకు తక్షణ కర్తవ్యంగా ప్రజలను ప్రజా ఉద్యమాలలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, పోతగాని నర్సింహా, పి.సతీశ్, మోహనరెడ్డి,బుచ్చయ్య,పాక లింగుస్వామి,పందుల సత్తయ్య, కొత్త బాబు, కొత్త యాదయ్య, ఎర్ర వెంకటయ్య,డాక్టర్ సైదులు, బోదాసు యాదగిరి, గంగదారి అంజయ్య,కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల ముందు చెర్వుకుంటలను తలపిస్తున్న నీటి గుంతలు

పీఏపల్లి, మేజర్ న్యూసః



పెద్దఅడిశర్లపల్లి మండల కేంద్రంలో పలు వీధులు కొద్దిపాటి వర్షాలకు సైతం జలమయమై రోజుల తరబడి ఇండ్ల ముందర నీటి నిల్వలు చిన్నపాటి కుంటలను తలపిస్తున్నాయి. ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు గ్రామం మొత్తం పునరావాస కేంద్రం అయినప్పటికీ నీటి నిల్వలతో తలపిస్తుండగా అట్టి నీటి నిలువలలో దోమలు ఈగలు స్థావరాలు ఏర్పాటు చేసుకోవడంతో గ్రామ ప్రజలు పలు రకాల ఆరోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజలు ఇండ్ల నుండి బయట అడుగు పెట్టాలంటే చెరువు కుంటలలో దిగినట్లుగానే ఆప్రాంతం మొత్తం తలపిస్తుండటంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆయా ఇండ్లలో ఉండే చిన్నపిల్లలు తెలిసి తెలియక బయట అడుగు పెడితే తీవ్ర ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. కాలనీలో నీటి నిల్వలు లేకుండా చేయాలంటే శాశ్వత మార్గం చేపట్టాలన్నారు. ఆ కాలనీలో దాదాపు 300 మీటర్లు మురికి కాలువను ఏర్పాటుచేసి పాత గ్రామానికి నీటిని తరలిస్తే తప్ప శాశ్వత మార్గం లేదని ప్రజలు పేర్కొన్నారు గ్రామంలో నివాసాలు ఉండే ఇండ్ల మధ్యలో ఖాళీ స్థలాలు అధికంగా ఉండటంతో నీటి నిలువలు అధికంగా ఉంటున్నాయని దీంతో చిన్నారులు మూగజీవులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు తెలిపారు.

## నిశ్చితార్థం వేడుకలో ప్రవీణ వెంకట్ రెడ్డి దంపతులు

చింతపల్లి, మేజర్ న్యూసః



చింతపల్లి మండలం గొడుకొండ్ల యస్.వి.ఆర్ గార్డేన్స్ లో కురంపల్లి గ్రామానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ముదిరాజ్ సంఘం చింతపల్లి మండల అధ్యక్షుడు. పూల .యాదయ్య కూతురు మౌనిక రాకేష్ నిశ్చితార్థం వేడుకలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల. ప్రవీణ వెంకట్ రెడ్డి దంపతులు పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. .